www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 6 డిసెంబర్ 2025

5

ఏలూరు

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : మంత్రి

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి చెప్పారు. టిడిపి నూజివీడు నియోజకవర్గ కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. మంత్రి కొలుసు పార్థసారధి అర్జీలు స్వీకరించారు. వాటిలో కొన్నింటిని తక్షణమే పరిష్కరించగా మరికొన్ని త్వరలో పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ల్యాండ్, ఫెన్సింగ్, ఇళ్ల స్థలాలు, రెవెన్యూ, రోడ్ల సమస్యలపై అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమానికి గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయి నాయకులందరూ సహకరించాలని మంత్రి కోరారు. కూటమి నాయకులు, కార్యకర్తలందరూ సమన్వయంతో కలసి పనిచేసి ప్రజా సమస్యలు పరిష్కరించాలన్నారు. కొన్ని సమస్యలు సంబంధిత అధికారులతో చర్చించి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. ప్రజాదర్బార్‌లో వచ్చిన ఫిర్యాదులన్నీ అత్యంత పారదర్శకంగా బాధ్యతతో పరిష్కరిస్తామన్నారు.

కొంచెం ఇష్టం కష్టం..!

ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షల నిర్వహణలో మార్పులు చేసిన ప్రభుత్వం

ఆరు పరీక్షలను ఐదు పరీక్షలుగా కుదింపు

బోటనీ, బయాలజీ సబ్జెక్టులు కలిపి ఒకటే పరీక్ష

విద్యార్థులు ఒత్తిడికి గురయ్యే ప్రమాదం

ఉత్తీర్ణతపై ప్రభావం పడుతుందంటున్న విద్యావేత్తలు, విద్యార్థి సంఘాలు

వచ్చే ఏడాది ఫిబ్రవరి 23న ఇంటర్ పరీక్షల నిర్వహణ

గందరగోళంలో ఇంటర్ విద్యార్థులు

ప్రజాశక్తి - భీమవరం

ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షల నిర్వహణలో ప్రభుత్వం మార్పులు చేసింది. ఆరు పరీక్షలను ఐదు పరీక్షలుగా కుదించింది. బోటనీ, జువాలజీ కలిపి బయాలజీ పరీక్షగా మార్పు చేసింది. ఈ నేపథ్యంలో విద్యార్థులు ఒత్తిడికి గురయ్యే ప్రమాదం ఏర్పడడమే కాకుండా ఉత్తీర్ణతపై తీవ్ర ప్రభావం పడుతుందని విద్యార్థి సంఘాలు, విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. దీంతో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు గందరగోళ పరిస్థితిలో ఉన్నారు.

విద్యా విధానంలో కూటమి ప్రభుత్వం అనేక మార్పులు చేస్తోంది. దీనిలో భాగంగా ఇంటర్ ఫస్టియర్ ఎంపిసి, బైపిసి గ్రూపుల్లోని ఆరు పరీక్షలను ఐదింటికి కుదించింది. ఈ నేప థ్యంలో సబ్జెక్టుల మార్కులు మారాయి. ఎంపిసి మార్కులు మొత్తం 500, రాత పరీక్షలకు 470, ప్రాక్టికల్స్ (కెమిస్ట్రీ 15-ఫిజిక్స్ 15) 30 మార్కులు ఇప్పటి వరకూ మ్యాథ్స్ సబ్జెక్టును రెండు పేపర్లుగా నిర్వహిస్తున్నారు. పేపర్ 1ఎకి 75 మార్కులు, పేపర్ 1బికి 75 మార్కులు మొత్తం 150 మార్కులతో పరీక్షలు జరిగేవి. ఇకపై 100 మార్కులతో ఒకే పేపరు నిర్వహిస్తారు. పాస్ మార్కులు 35, ఫిజిక్స్ 85, కెమిస్ట్రీ 85, ఫస్ట్, సెకండ్ లాంగ్వేజ్‌కు వంద మార్కుల చొప్పున రెండు పరీక్షా పత్రాలు ఇస్తారు. బైపిసిలో మార్కులు మొత్తం 500, రాత పరీక్షలకు 455, ప్రాక్టికల్స్ (కెమిస్ట్రీ 15, ఫిజిక్స్ 15, బోటనీ, జువాలజీ 15) 55 మార్కులు. బోటనీ 60 మార్కులకు, జువాలజీ 60 మార్కులకు రెండు పేపర్లు ఉండేవి. ఇప్పుడు ఈ రెండు కలిపి 85 మార్కులుగా ఒకే ప్రశ్నాపత్రంగా ఇస్తారు. ఆన్సర్ షీట్లు మాత్రం రెండుగా ఉంటాయి. బోటనీ 43 మార్కులు, జువాలజీ 42 మార్కులుగా ప్రశ్నలు ఉంటాయి. ఉత్తీర్ణత 29.5 మార్కులుగా నిర్ధారించారు. కానీ అర మార్కు ఉండదు. 29 మార్కులు వస్తే ఉత్తీర్ణతగా తీసుకుంటారు. ఫిజిక్స్ 85, కెమిస్ట్రీ 85 మార్కులకు ఉంటుంది. ఫస్ట్, సెకండ్ లాంగ్వే జెసు వంద మార్కుల చొప్పున పరీక్ష పత్రాలు ఇస్తారు. ఈ విధానంలో ఫస్టియర్ పరీక్షలు రాసిన విద్యార్థులు సెకండ్ ఇయర్లోనూ కొనసాగిస్తారు. ప్రస్తుతం ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పాత విధానంలోనే ప్రశ్నాపత్రాలు ఉంటాయి. పశ్చిమగోదావరి జిల్లాలో 146 ఇంటర్ ప్రభుత్వ, ప్రయివేటు విద్యా సంస్థల నుంచి 19,703 మంది విద్యార్థులు ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు రాయనున్నారు. వారిలో సోషల్ వెల్ఫేర్ ఒకటి నుంచి 110 మంది, ఒకేషనల్ 373 మంది, ఎయిడెడ్ 651 మంది, ప్రభుత్వ 1,625 మంది, ప్రయివేటు 16,647, హెచ్‌ఎస్ ప్లస్ నుంచి 297 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. ఏలూరు జిల్లాలో కూడా సుమారు 170 వరకూ ఇంటర్ ప్రభుత్వ, ప్రయివేటు కళాశాలు ఉన్నాయి. ఇక్కడ కూడా దాదాపుగా 20 వేల మంది ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు రాయనున్నారు. ప్రభుత్వ కళాశాలలు, ప్లస్ 2 కళాశాలల్లోని విద్యార్థులకు ప్రశ్నాపత్రాలపై అవగాహన పెంచేందుకు ఓరియంటల్ క్లాసులు నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయులు ప్రశ్నాపత్రాలు రూపకల్పన చేసి వాటి విధానాన్ని అవగాహన కల్పిస్తున్నారు. అయితే ఇప్పటికే ఇంటర్మీడియట్ పరీక్షల టైం టేబుల్ వచ్చేసింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 23న పరీక్షలు జరగనున్నాయి. ఈ ఏడాది విద్యార్థులు కొత్త సిలబస్ పరీక్షలకు హాజరుకానుండడంతో అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ అదనపు తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులు వెనుకబడుతున్న అంశాల్లో ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చి అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఫిబ్రవరిలో జరిగే ప్రధాన పరీక్షల సమయానికి పరీక్షలపై భయం తొలగి, వంద శాతం ఫలితాలు సాధించేలా ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నారు. అయితే ఈ ఆదది పరీక్షల నిర్వహణలో మార్పులు చోటు చేసుకోవడంతో విద్యార్థుల్లో పరిస్థితి ఏర్పడ్డాయి. బోటనీ, జువాలజీ కలిపి ఒకటే పరీక్షగా నిర్వహించడంతో విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి పడనుంది. ఈ రెండు సబ్జెక్టులు కలిపి ఒకేసారి పరీక్ష పెట్టడంతో విద్యార్థులు ఆశించిన మేర సబ్జెక్ట్‌పై దృష్టి పెట్టే పరిస్థితి ఉండదు. ఈ నేపథ్యంలో విద్యార్థుల ఉత్తీర్ణతపై ప్రభావం పడుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే కూటమి ప్రభుత్వ మాత్రం ఇంటర్ పరీక్షల్లో మార్పు అనేది విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో అవసరమని చెబుతోంది. అయితే పరీక్షలు ఏకగ్రతతో రాయాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వం చేసిన మార్పులతో విద్యార్థులు గందరగోళానికి గురై పరీక్షలు ఆశించిన మేర రాసే పరిస్థితి కనిపించట్లేదు. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం విద్యారంగానికి, విద్యార్థుల భవిష్యత్తుకు తగిన విధంగా నిర్ణయాలు తీసుకుంటేనే వారి భవిష్యత్తుకు పూల బాట వేసిన వారవుతారని విద్యార్థి సంఘాలు, విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

విద్యార్థినితో మాట్లాడుతున్న రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి

దేశ నిర్మాణంలో యువత పాత్ర కీలకం

మెగా పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశాలు

విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాది

రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజాశక్తి - నూజివీడు

దేశ నిర్మాణంలో యువత పాత్ర కీలకమని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. నూజివీడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్లస్ (బాలికలు) ఉన్నత పాఠశాలలో శుక్రవారం మెగా పిటిఎం 3.0 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు. మెగా పేరెంట్స్, టీచర్స్, విద్యార్థినులతో మమేకమై పాఠశాలలో మౌలిక సదుపాయాలు, విద్యాబోధన, మధ్యాహ్న భోజన పథకం, తదితర విద్యా పథకాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. రూ.97.40 లక్షలతో (పిఎంఎస్ హెచ్‌ఆర్‌ఐ) నిధులతో బాలికల గ్రంథాలయం, కెమిస్ట్రీ, సైన్స్, బయాలజికల్ ల్యాబ్‌లు, ప్లే గ్రౌండ్, పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి ప్రారంభించి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ముందుగా విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. జ్యోతి ప్రజ్వలన చేసి మంత్రి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా తల్లిదండ్రులు, టీచర్ల ఆత్మీయ సమావేశాలు పండుగ వాతావరణంలో విజయవంతంగా జరుగుతున్నాయన్నారు. విద్యా రంగంలో విశేష సేవలందించిన వ్యక్తుల పేర్లను ప్రభుత్వ పథకాలకు పెట్టి వాటిని సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు. దేశానికి, రాష్ట్రానికి ఆస్తి విద్యార్థులేనని అన్నారు. గత సంవత్సరంలో తల్లిదండ్రులు, టీచర్లు, విద్యార్థులు 2.28 కోట్ల మంది ఆత్మీయ సమావేశంలో పాల్గొని, గిన్నిస్ బుక్‌లో రికార్డు నమోదైందన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే రాజకీయ నాయకుల ఫొటోలు, రంగులు తీసేయాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. పాఠశాలల్లో విద్యాభ్యాసం, విద్యకు సంబంధించిన సమావేశాలు, జాబ్ మేళాలు తప్ప మరే ఇతర కార్యక్రమాలు నిర్వహించొద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. విద్యతోపాటు నైతిక విలువలూ ముఖ్యమన్నారు. ఒకటి నుంచి 12వ తరగతి విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థిమిత్ర స్టూడెంటు కిట్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డివైఇఓ పిఎస్.సుధాకర్, తహశీల్దార్ జి.బద్రు, ఎంపిడిఒ సిహెచ్.రాఘవేంద్రనాథ్, పురపాలక సంఘం కమిషనరు కె.పీరయ్య, ఎంఇఒ డి.వరప్రసాద్, నేతలు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాల పెంపునకు పిటిఎం దోహదం : కలెక్టర్

దెందులూరు : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల స్థాయిని మెరుగుపర్చేందుకు పేరెంట్స్, టీచర్స్ సమావేశాలు ఎంతగానో దోహదం చేస్తాయని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. స్థానిక గారపాటి హైమావతి దేవి జిల్లా పరిషత్ హైస్కూల్ ప్లస్‌లో శుక్రవారం పండుగ వాతావరణంలో జరిగిన మెగా పిటిఎం 3.0లో ఎంఎల్‌ఎ చింతమనేని ప్రభాకర్‌తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తమ పిల్లల అభ్యాసన సామర్థ్యాన్ని తల్లిదండ్రులు తెలుసుకుని వాటిని మెరుగుపర్చుకోవడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించొచ్చన్నారు. గత జులై 10వ తేదీన జిల్లాల్లోని అన్ని ప్రభుత్వ, పాఠశాలలు, కళాశాలల్లో నిర్వహించిన మెగా పిటిఎం కార్యక్రమం మంచి ఫలితాలు ఇచ్చిందన్నారు. విద్యావ్యవస్థలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిందని, వాటిని అందిపుచ్చుకుని విద్యార్థులు ఉజ్వల భవిత్తును సాధించాలని తెలిపారు. పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు తాను అందిస్తానని తెలిపారు. ఎంఎల్‌ఎ చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యతిస్తోందన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో తల్లికి వందనం కార్యక్రమానికి అత్యధిక నిధులు కేటాయించడం, విద్యాభివృద్ధికి తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు మెగా పిటిఎం కార్యక్రమంలో పాల్గొనేలా ఉపాధ్యాయులు, విద్యాశాఖాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా రైజింగ్ స్టార్ సాధించిన విద్యార్థి, ఎంఎంఎస్ స్కాలర్‌షిప్ సాధించిన విద్యార్థులు, మాక్ అసెంబ్లీకి ఎంపికైన విద్యార్థులకు మెమెంటోలు జిల్లా కలెక్టర్, ఎంఎల్‌ఎ అందజేశారు. పాఠశాలకు క్రీడా పరికరాలు, ప్రహరీ గోడ, టాయిలెట్లు, క్రీడా స్థలం అభివృద్ధి, సైకిల్ స్టాండ్ తదితర సౌకర్యాలు కల్పించాలని విద్యార్థులు కోరగా, మంజూరు చేస్తామని కలెక్టర్, ఎంఎల్‌ఎ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డిఇఒ వెంకటలక్ష్మమ్మ, నియోజకవర్గ ప్రత్యేక అధికారి, గృహ నిర్మాణ శాఖ పీడీ సత్యనారాయణ, ఐసిడిఎస్ శారద, జిల్లా బాలల సంరక్షణాధికారి సూర్యచక్రవేణి, తహశీల్దార్ సుమతి, ఎంఇఒ ఎవిఎన్‌వి.ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వడ్లపట్ల విజయ్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులకు కలెక్టర్ వెట్రిసెల్వి, ఎంఎల్‌ఎ చింతమనేని ప్రభాకర్ స్వయంగా భోజనం వడ్డించి వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

దెందులూరు : పిటిఎంలో కలెక్టర్ వెట్రిసెల్వి

అక్రమ సస్పెన్షన్లు ఎత్తివేయాలి

కొనసాగిన రిలే నిరాహార దీక్షలు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఏలూరు ఆర్‌టిసి పెట్రోల్ బంక్ అవినీతి వ్యవహారంలో నలుగురు ఉద్యోగులను అక్రమంగా సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ ఆర్‌టిసి కార్మిక సంఘాల జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం 12వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా జెఎసి నాయకులు వై.శ్రీనివాసరావు మాట్లాడుతూ పెట్రోల్ బంక్‌లో రూ.83 లక్షల అవినీతి విషయంలో 14 మందికి ఛార్జిషీట్లు ఇచ్చిన అధికారులు రూ.50 లక్షలు చెల్లించిన పది మంది ఉద్యోగులను వదిలేసి కట్టలేని నలుగురిని సస్పెండ్ చేయడం సరికాదన్నారు. అసలు అవినీతి వ్యవహారంలో పోలీసు కేసు పెట్టామని అధికారులు చెబుతున్నప్పటికీ, ఇంతవరకూ పోలీసులు విచారణ చేస్తున్నట్లుగానీ, ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు గానీ తెలియలేదని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే పోలీసులు మౌనం వహించారా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా అసలు దోషులను శిక్షించి అక్రమ సస్పెన్షన్లు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. దీక్షల్లో ఎస్ఎల్.రావు, ఆర్ఎస్.కృష్ణ, పి.పరమయ్య, ఎస్.నాగేంద్ర, డి.బుజ్జిబాబు, టిఎస్.కిరణ్, జి.తేజ, డి.శ్రీరాములు, పి.బి రమణ కూర్చున్నారు.



దీక్షలో పాల్గొన్న నేతలు

విద్య ద్వారానే అభివృద్ధి : కలెక్టర్ వెట్రిసెల్వి

ప్రజాశక్తి - దెందులూరు

సమాజంలో విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్‌ను శుక్రవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రతి తరగతి గదికీ వెళ్లి విద్యార్థినులతో మమేకమై వారి విద్యా ప్రగతిని స్వయంగా పరిశీలించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ చిన్నతనం నుంచి ఇష్టపడి విద్యనభ్యసిస్తే ఉజ్వల భవిష్యత్తు మన సొంతమవుతుందన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో చేయూతనిస్తోందన్నారు. తల్లికివందనం పథకం కింద తల్లులకు ఆర్థిక సహాయం అందిస్తోందని, పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్, బూట్లు, ఉచితంగా అందించడంతోపాటు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందిస్తోందన్నారు. తమ పిల్లలు చదువులో ఎంత పురోగతి సాధిస్తున్నారు, వారి ప్రవర్తన ఎలా ఉంది, సామాజిక సమస్యలపై అవగాహన పెంచుకుంటున్నారా లేదా ఇలా అనేక అంశాలపై తల్లిదండ్రులు నేరుగా తెలుసుకునే అవకాశం కల్పించడమే మెగా పిటిఎం లక్ష్యమని తెలిపారు. అనంతరం పాఠశాలలో నిర్వహిస్తున్న అంగన్వాడీ ప్రీ స్కూల్‌లో కలెక్టర్ వెట్రిసెల్వి పిల్లలతో సరదాగా గడిపారు. కార్యక్రమంలో డిఇఒ వెంకటలక్ష్మమ్మ, నియోజకవర్గ ప్రత్యేక అధికారి, గృహ నిర్మాణ శాఖ పీడీ సత్యనారాయణ, ఐసిడిఎస్ శారద, జిల్లా బాలల సంరక్షణాధికారి సూర్యచక్రవేణి, తహశీల్దార్ సుమతి, ఎంఇఒ ఎవిఎన్‌వి.ప్రసాద్ పాల్గొన్నారు.

చిన్నారులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెట్రిసెల్వి

కొబ్బరి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

ఎపి కొబ్బరి రైతుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కె.శ్రీనివాస్

ప్రజాశక్తి - పెదవేగి

కొబ్బరి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, వెయ్యి కొబ్బరి కాయలకు రూ.20 వేలు ధర ఇవ్వాలని ఎపి కొబ్బరి రైతుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. విజయరాయిలో కొబ్బరిరైతుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. అనంతరం కొబ్బరి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ కొబ్బరి కాయల ధరలు పడిపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. కొబ్బరి వెయ్యి కాయల ధర రూ.26 వేల నుంచి రూ.14 వేలు, రూ.15 వేల వరకు పడిపోవడంతో కొబ్బరి రైతులు నష్ట పోతున్నారని చెప్పారు. కర్ణాటక, కేరళ రాష్ట్రాల నుంచి ఎగుమతులు పెరగడంతో మన కొబ్బరి కాయలకు ధర పడిపోయినట్లు వ్యాపారులు చెప్పి ఇక్కడ కొబ్బరి కాయల ధరలు తగ్గించి వేయడం తగదన్నారు. ఒక్కసారిగా కొబ్బరి కాయల ధర తగ్గించడం మార్కెట్ మాయాజాలంతో రైతులను మోసగించడమేనని విమర్శించారు. కొబ్బరి రైతులు అనేక ఏళ్లుగా నష్టపోయారని, ధర పెరిగిందనే సంతోషం ఎంతో కాలం లేదన్నారు. వెయ్యి కొబ్బరికాయలకు కనీస ధర రూ.20 వేలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేకపోతే కొబ్బరి రైతులను సమీకరించి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విజయరాయి ప్రాంతీయ కొబ్బరి రైతుల సంఘం ఉపాధ్యక్షులు మున్నంగి సుబ్బారెడ్డి, కార్యదర్శి బొల్లు రామకృష్ణ, కొబ్బరి రైతులు కోనేరు సతీష్ బాబు, గుదిబండి వీరారెడ్డి, కొండా విజయప్రసాద్, ఆలపాటి వాసు, తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న నేతలు, కొబ్బరి రైతులు

పోలవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గాన్ని కలపాలి

రౌండ్‌టేబుల్ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

పోలవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గాన్ని కలపాలని కోరుతూ బుట్టాయగూడెం ప్రజాసంఘాల కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో పలువురు డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన పోలవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గం లేకపోవడంతో ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదన్నారు. పోలవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గాన్ని కలిపే విధంగా ఆలోచన చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారులకు తెలిసే విధంగా పోలవరం నియోజకవర్గంలోని గిరిజనలు పడుతున్న ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని కార్యాచరణ ప్రకటించారు. ఈ నెల ఎనిమిదో తేదీన అన్ని పంచాయతీ కార్యాలయాల వద్ద వినతి పత్రాలు అందించడం, తొమ్మిదో తేదీన విద్యార్థులు, గ్రామ ప్రజలతో కలిపి అన్ని గ్రామాల్లో మానవహారం, పదో తేదీన కెఆర్.పురం ఐటిడిఎ పిఒకు వినతిపత్రం, 11న ఎంఎల్‌ఎకు, ఆర్‌డిఒకు వినతిపత్రం, 12న కలెక్టర్‌కు వినతిపత్రం, 13న ఎంపిటిసి జెడ్‌పిటిసి, సర్పంచులు, కేశ కమిటీల ద్వారా వినతి పత్రాలను ప్రభుత్వానికి పంపించే కార్యక్రమం, 14, 15, 16 తేదీల్లో టి.నర్సాపురం, కొయ్యలగూడెం, గోపాలపురం, జిల్లాలోని ఆదివాసీ గ్రామాల ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం, 17న అన్ని మండల కేంద్రాల్లో ధర్నా కార్యక్రమం, 22న ఏజెన్సీ మండలాల బంధు కార్యక్రమం చేసే విధంగా కార్యాచరణను నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ, పోలోజు నాగేశ్వరరావు, ముక్కయ్య, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎ.రవి

గుండెపోటుతో అంగన్‌వాడీ టీచర్ మృతి

ప్రజాశక్తి - చింతలపూడి

మండలంలోని సుప్రీంపేట-2 అంగన్వాడీ టీచర్ సందిపం వరలక్ష్మి (61) గుండెపోటుతో మృతి చెందారు. శుక్రవారం అంగన్‌వాడీ సెంటర్‌లో విధి నిర్వహణలో ఉండగా గుండెపోటు రావడంతో స్థానికులు చింతలపూడి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే ఆమె మృతి చెందినట్లు ధ్రువీకరించారు. ఆమె మృతికి సిడిపిఒ, సిఐటియు, సిపిఎం, ప్రజా సంఘల నాయకులు సంతాపం తెలిపారు.

నివాళులర్పిస్తున్న నేతలు

పని ఒత్తిడితోనే వరలక్ష్మి మృతి : సిఐటియు

ఇచ్చిన ఫోన్లు పనిచేయక, యాప్‌ల భారం, పని ఒత్తిడితోనే అంగన్వాడీ కార్యకర్త వరలక్ష్మి గుండెపోటుతో మృతి చెందారని సిఐటియు నాయకులు ఆర్‌విఎస్.నారాయణ, నత్త వెంకటేశ్వరరావు అన్నారు. రాష్ట్రంలో పేద గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలకు అంగన్వాడీ వర్కర్లు అనేక సేవలందిస్తున్నారన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2019 నుంచి అంగన్వాడీలకు జీతాలు పెరగడం లేదన్నారు. అధికారుల వేధింపులు, యాప్‌లు ఎక్కువై ఇచ్చిన ఫోన్లు పనిచేయక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. 2024 జులైలో అంగన్వాడీలకు వేతనాలు పెంచుతామని, ఇతర సమస్యలు పరిష్కరిస్తామని మినిట్స్ ఇచ్చారని, కాని ఇప్పటివరకు వేతనాలు పెంచలేదని చెప్పారు. అన్ని యాప్‌లు కలిపి ఒక యాప్ చేయాలని, పనిచేయని ఫోన్లు తొలగించి 5 జి కొత్త ఫోన్లు ఇవ్వాలని కోరారు. చనిపోయిన అంగన్వాడీ కార్యకర్తకు ప్రభుత్వం న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

యువతిపై వ్యక్తి అత్యాచారం

నిందితుని కోసం గాలిస్తున్నాం : డిఎస్‌పి శ్రావణ్‌కుమార్

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

ఏలూరు టూటౌన్ పరిధిలో అర్ధరాత్రి వేళ యువతిపై వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డాడు. నిందితులను పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టామని ఏలూరు డిఎస్‌పి డి.శ్రావణ్‌కుమార్ చెప్పారు. ఏలూరు పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో శుక్రవారం ఆయన ఏలూరు టూటౌన్ సిఐ కె.అశోక్‌కుమార్‌తో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఏలూరు కొత్తపేట ప్రాంతానికి చెందిన సస్పెక్ట్ షీట్, చోరీ కేసుల్లో నిందితుడు పి.జగదీష్‌బాబు మంగళగిరిలో ఆర్‌టిసి ప్రయివేట్ బస్సుల్లో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అతను చోరీ కేసుకు సంబంధించి కోర్టు వాయిదా నిమిత్తం ఈ నెల రెండో తేదీన ఏలూరు నగరానికి వచ్చాడు. ఏలూరు చోడిదిబ్బ ప్రాంతానికి చెందిన మహిళతో వివాహేతర సంబంధం ఉంది. జగదీష్ తన స్నేహితుడు భవానికుమార్‌తో కలిసి అదేరోజు ఆ మహిళ ఇంటికి వెళ్లాడు. అక్కడ జగదీష్‌కు, మహిళకు మధ్య కొంత వివాదం ఏర్పడింది. మహిళ ఇంట్లో ఉంటున్న ఎన్‌టిఆర్ జిల్లాకు చెందిన యువతిపై అదేరోజు అర్ధరాత్రి రెండు గంటల సమయంలో జగదీష్ అత్యాచారానికి పాల్పడ్డాడు. మూడో తేదీన బాధితురాలు టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. బాధితురాలిని పోలీసులు ఏలూరు జిజిహెచ్‌కు తరలించి వైద్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు చేపట్టారు. బాధితురాలిపై అఘాయిత్యానికి పాల్పడిన సస్పెక్ట్ షీట్ హోల్డర్ జగదీష్, పలు కేసుల్లో నిందితుడైన మరో వ్యక్తి ఎల్.భవానీకుమార్‌పై కేసు నమోదు చేసినట్లు డిఎస్‌పి తెలిపారు. జగదీష్‌పై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ, అత్యాచారం కేసు నమోదు చేశామని, నిందితుల కోసం గాలిపు చర్యలు చేపట్టామని, త్వరలోనే పట్టుకుంటామని డిఎస్‌పి తెలిపారు.

ఎన్‌టిఆర్ జిల్లాకు చెందిన యువతి స్నేహితుడు ఏలూరులోని జైలులో రిమాండ్‌లో ఉండటంతో అతడిని చూసేందుకు ఇన్‌స్టాగ్రామ్‌లో స్నేహితురాలైన యువతి ఇంట్లో ఉండేందుకు వచ్చింది. ఆమె తండ్రి మృతి చెందగా తల్లిపైన సైతం విజయవాడలో పలు కేసులు ఉన్నాయని డిఎస్‌పి స్పష్టం చేశారు.

భూమి సారాన్ని కాపాడుకోవాలి

ప్రజాశక్తి - కామవరపుకోట

భూమి సారాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని మండల వ్యవసాయ శాఖాధికారి డి.ముత్యాలరావు తెలిపారు. ప్రధానమంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన 2025-26క్రింద నేల ఆరోగ్యం, సంతనోత్పత్తి పథకంలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నేల, ప్రాముఖ్యత, మట్టి నమూనాల సేకరణ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి రోజు రోజుకు మారుతున్న పరిస్థితులను బట్టి భూకాలుష్యం, రసాయనిక ఎరువులు పురుగుమందులు వినియోగం తదితర అంశాలు నేలను పనికిరాకుండా చేస్తున్నాయన్నారు. భూమిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తప్పనిసరిగా ప్రతి విద్యార్థి కూడా నేల గురించి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రస్తుతం భూమి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని, రోజు లక్షల టన్నుల చెత్త భూమిపై పేరుకుపోతుందని, ప్లాస్టిక్ వినియోగం భూమికి హానికరంగా మారిందని, డ్రెయినేజీ మురుగు నీరు సముద్రాల్లో కలుస్తూ వాటిని కాలుష్యం చేస్తున్నాయని, దీనివల్ల నేలలో సహజ సారం దెబ్బతింటుందని, పంటల దిగుబడి బాగా తగ్గిపోతుందని తెలిపారు. దిగుబడిని పెంచేందుకు ఎరువుల వాడకం విపరీతంగా పెరుగుతుందని, దీంతో భూమి సారహీనం అవుతుందని తెలిపారు. సాంప్రదాయ పద్ధతిలో పంటలు పండించాలని, నీటి వృధాను తగ్గించుకోవాలని, అడవుల పెంపకం ద్వారా భూసారం పెరుగుతుందని తెలిపారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి పొలాల్లోకి వెళ్లి మట్టి నమూనాలు సేకరించే పద్ధతిని తెలియజేస్తూ వారి సమక్షంలోనే మట్టి నమూనాను సేకరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు మనోహర్, గిరీష, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థుల పురోగతిలో తల్లిదండ్రుల పాత్ర కీలకం

ప్రజాశక్తి - చింతలపూడి

విద్యార్థులు కష్టపడి చదివే విధంగా తల్లితండ్రులు కృషి చేయాలని చింతలపూడి ఎంఎల్ఎ సొంగా రోషన్‌కుమార్ అన్నారు. మండలంలోని రేచర్ల పాఠశాలలో నిర్వహించిన మెగా పిటిఎం 3.0 కార్యక్రమంలో ఎంఎల్ఎ రోషన్‌కుమార్ పాల్గొన్నారు. విద్యార్థుల తరగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లితండ్రులు ప్రతిరోజూ భోజనం సమయంలో వారి పిల్లలతో మాట్లాడి స్కూల్ విషయాలు తెలుసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ రామారావు, ఎంఇఒ-2 కిరణ్‌బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి, హిందీ ఉపాధ్యాయులు, స్కూల్ ఛైర్మన్, కూటమి నాయకులు పాల్గొన్నారు.


ఏలూరులో...

ఏలూరు అర్బన్ :భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలిచే లక్ష్యంతో విద్యార్థులంతా సంకల్ప సహితులై గట్టిపట్టుతో ప్రయత్నించాలని ఏలూరు ఎంఎల్ఎ బడేటి చంటి సూచించారు. ఏలూరు అగ్రహారంలోని కస్తూరిబా నగరపాలక బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్ - టీచర్ మీట్‌ను అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎంఎల్ఎ బడేటి చంటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా విద్యార్థులు తయారు చేసిన క్రాఫ్ట్స్‌ను ఆసక్తిగా తిలకించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు ఆయన పలు సూచనలు చేశారు. అనంతరం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా చేపట్టిన వందరోజుల క్యాంపెయిన్‌లో భాగంగా ప్రతిఒక్కరితో ఎంఎల్ఎ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో హెచ్ఎం మాధవీలత, ఎంఇఒ-2 అరుణ్ కుమార్, ఏలూరు అర్బన్ తహశీల్దార్ గాయత్రీదేవి, ఇడా ఛైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి ఛైర్మన్ మామిళ్లపల్లి పార్థసారథి, తదితరులు పాల్గొన్నారు.

జీలుగుమిల్లి :విద్యా నేర్చుకునే పిల్లల తల్లితండ్రులను పాఠశాలలకు దగ్గర చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మండల ప్రత్యేకాధికారి ఎ.సుబ్బరాయన్ తెలిపారు. మండలంలోని లక్ష్మీపురం ఎంపియుపి పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. బర్రింకలపాడు గిరిజన గురుకుల పాఠశాలలో నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో ఎంఇఒ కె.శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సున్నం ఉషారాణి, జగదాంబ, ఎంఇఒలు కె.శ్రీనివాస్ బుచ్చయ్య, ఎంపిడిఒ నిఖిల్ మధుశరణ్, ప్రిన్సిపల్, బి.సతీష్, శ్రీ పాద రామకృష్ణ, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి అల్లాడి రాజు, జనసేన పార్టీ మండల ప్రెసిడెంట్ పి.రాము, ఎంపిటిసి సభ్యులు సున్నం సురేష్, నాలి శ్రీను, పీడీ రమేష్, ఎస్ఎంసి కమిటీ సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెం : మండలంలో వివిధ పాఠశాలల్లో పేరెంట్స్ కమిటీ సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు విస్తృతంగా పాల్గొని పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మండలంలోని ఎర్రంపేట, గొల్లగూడెం గ్రామాల్లోని మండల పరిషత్ పాఠశాలల్లో జరిగిన సమావేశానికి ఎంపిపి గంజిమాల రామారావు, గ్రామ అధ్యక్షుడు సాయి, ఎంపిటిసి సభ్యులు నారా అన్నపూర్ణ రామకృష్ణ, అగ్గిరాజు, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పిల్లలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని పాఠశాల అభివృద్ధి అంశాలపై లోతుగా చర్చించారు. విద్యాప్రమాణాల పెంపు, పాఠశాల వాతావరణం మెరుగుదల, విద్యార్థులకు అవసరమైన సదుపాయాలపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ఆర్గనైజింగ్ కార్యదర్శి గంగిరెడ్ల మేఘలాదేవి, సర్పంచి ముప్పిడి విజయకుమారి పాల్గొన్నారు.

ముసునూరు :మండలంలోని 16 గ్రామాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో, మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో కార్యక్రమం నిర్వహించారు. ఎంఇఒ బివిఎస్.సుబ్బారావు మాట్లాడారు. పాఠశాలలో విద్యార్థుల పురోగతితో పాటు, విద్యా ప్రమాణాలు, సమస్య లపై చర్చించేందుకు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఆయా గ్రామాల్లోని పలువురు నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో పాటు ప్రజాప్రతినిధులు, పూర్వ విద్యార్థులను కుడా ఆహ్వానించారు.

ద్వారకాతిరుమల : ద్వారకాతిరుమల మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్యక్రమం నిర్వహించారు. హెచ్ఎం సరళావాణి మాట్లాడారు. టిడిపి యువనాయకుడు ఓం ప్రకాష్ చౌదరి పిల్లలకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో

కలిదిండిలో...

ద్వారకాతిరుమల సర్పంచి కుంటం స్వర్ణలత, గోపాలపురం నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఉంగుటూరు : విద్యార్థుల పురోగతిలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని ఉంగుటూరు ఎంఎల్ఎ పత్సమట్ల ధర్మరాజు అన్నారు. మెగా పిటిఎం కార్యక్రమంలో భాగంగా నారాయణపురం మహాత్మాగాంధీ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో శుక్రవారం నిర్వహించిన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బెజగం శ్రీనివాసు అధ్యక్షత వహించారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులతో సహపంక్తి భోజనం చేశారు. సర్పంచి దిడ్ల అలకనంద, డిప్యూటీ ఎంపిడిఒలు ముత్తయ్య, గెడ్డం రమేష్‌బాబు, కళాశాల అభివృద్ధి కమిటీ నాయకులు ఈపూరి సత్యనారాయణ, బొమ్మిడి అప్పారావు, సాగిరాజు జానకిరామరాజు, వేగేశ్న రంగరాజు, విశ్రాంత పీడీ ఆదిరెడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు. మండలంలో హైస్కూల్స్, ప్రాథమిక పాఠశాలల్లో ఆయన ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో నిర్వహించారు. డివైఇఒ నిమ్మగడ్డ రవీంద్రభారతి, విద్యాశాఖాధికారులు పాల్గొన్నారు.

టి.నరసాపురం :మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కార్యక్రమంక ఘనంగా నిర్వహించారు. మెగా పేరెంట్స్ పేరుతో పాఠశాలల్లో జరిగిన సమావేశాల్లో ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు సాధించిన ప్రగతి, ఉత్తీర్ణత శాతాన్ని తల్లిదండ్రులకు తెలిపారు. ఆయా చోట్ల జరిగిన కార్యక్రమాల్లో ఎంపిడిఒ

ఉంగుటూరులో...

జి.మణికుమారి, విద్యాశాఖాధికారులు టి.రామ్మూర్తి, ఎస్.కళ్యాణి, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కలిదిండి : మండలంలోని మట్టగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. డిసి ఛైర్మన్ నాగిడి వీరబ్రహ్మం, తిరుమాని గోపాలకృష్ణ, పాండురంగారావు, బొమ్మిడి మాద్రాజు, కోకా తాతయ్య, కొపనాతి వెంకటేశ్వరరావు, మోకా నరసింహస్వామి, తిరుమలశెట్టి ఈశ్వర పరశురాముడు, రాంబాబు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పోలవరం : మండలంలోని గూటాల జిల్లా పరిషత్ హైస్కూల్, పోలవరం ప్రభుత్వ హైస్కూల్ సహా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం మెగా పేరెంట్స్ డే కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. గూటాల జిల్లా పరిషత్ పాఠశాలలో లైబ్రరీ, పాథ్ ల్యాబ్, పిల్లలకు సంబంధించిన ప్రయోగ పరికరాలు, ల్యాబ్ సౌకర్యాలను అధికారులు కూటమి నాయకులు ప్రత్యక్షంగా పరిశీలించారు. పోలవరం, గూటాల పాఠశాలల్లో కార్యక్రమాలకు ట్రైకార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులు, పోలవరం ఎంపిపి సుంకర వెంకటరెడ్డి, తహశీల్దార్ సాయిరాజు, టిడిపి మండలాధ్యక్షులు మంగిన వెంకటరమణ (కొండ), కూటమి నాయకులు హాజరయ్యారు. గూటాల పాఠశాల

ముదినేపల్లిలో...

హెచ్ఎం జె.చంద్రశేఖర్, పోలవరం పాఠశాల హెచ్ఎం ఎల్.సత్యనారాయణ, పోలవరం నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

భీమడోలు : మండలంలోని పలు పాఠశాలల్లో కార్యక్రమం నిర్వహించారు. పోలసానిపల్లి సర్పంచి షేక్ రహీమా బేగం హసేన డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకులం(బాలికలు), ఎంపిపి ప్రాథమిక పాఠశాలలు-1, 2లలో నిర్వహించిన కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గురుకులంలో ప్రిన్సిపల్ భారతి ఆధ్వర్యంలో విద్యార్థులు సర్పంచి వివిధ వాద్యాలతో గౌరవ వందనం అందించారు. అనంతరం పలు అంశాలతో తయారుచేసిన స్టాల్స్ పరిశీలించారు. విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తులసి, లక్ష్మి, గ్రామపంచాయతీ కార్యదర్శి రామకృష్ణ పాల్గొన్నారు.

వేలేరుపాడు : మండలంలోని స్థానిక హై స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు అమరవరపు అశోక్ పాల్గొని మాట్లాడారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ ఛైర్మన్ బేతి శ్రీను, టిడిపి నాయకులు, జనసేన మండలాధ్యక్షులు గణేశుల ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి కొల్లూరి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

మండవల్లి :ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లోనే మెరుగైన విద్య అందుతుందని ఎంఎల్‌సి జయమంగళ వెంకటరమణ అన్నారు. స్థానిక ప్రభుత్వ కళాశాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన

వేలేరుపాడులో...

కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్, సర్పంచి మెండ ఝాన్సీ, గుడివాడ చిట్టిబాబు, ముళ్లపూడి సత్తిబాబు, గుడివాడ గణేష్, వీరమల్లు శివయ్య, సురేష్, ప్రిన్సిపల్ సాంసంగ్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముదినేపల్లి : ముదినేపల్లి ప్రభుత్వ ఇంటర్ కళాశాల, పాఠశాలల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ముఖ్య అతిథులుగా టిడిపి నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు, కో కన్వీనర్ కొడాలి వినోద్ హాజరై మాట్లాడారు. ప్రభుత్వం విద్యా వ్యవస్థలో చేపట్టిన మార్పులు, సంస్కరణలపై ప్రసంగించి విద్యార్థులకు, తల్లి తండ్రులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ముదినేపల్లి హైస్కూల్ ఛైర్మన్ ఉసల గాలిబాబు, మెంబర్ పేర్నిడి హనుమార్, డాక్టర్ అంబుల మనోజ్, అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని పెయ్యేరు, దాకరం, పెదపాలపర్రు, గురజ, వడాలి, సింగరాయపాలెం, అన్నీ గ్రామాల్లోని పాఠశాలల్లో సమావేశాలు నిర్వహించారు.

చింతలపూడిలో...

అందుబాటులో వ్యాక్సిన్

మండల పశు వైద్యాధికారి రమ్యశ్రీ

ప్రజాశక్తి - భీమడోలు

సీజనల్ వారీగా పశువులకు ఇతర జంతువులకు సంక్రమించే వివిధ రకాల వైరస్, బ్యాక్టీరియా రోగాల నిరోధానికి వ్యాక్సిన్ సిద్ధంగా ఉందని, మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఎ.రమ్యశ్రీ తెలిపారు. ఇప్పటికే సదరు వ్యాక్సిన్ వైద్యశాలలో సిద్ధంగా ఉందని, త్వరలోనే గ్రామాలవారీగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని కొనసాగించనున్నట్లు తెలిపారు. మండలంలో 3,622 కోళ్లు ఉన్నాయని, వైరస్ వల్ల కొక్కెరతెగులు సోకే అవకాశం ఉందని, దీని ప్రభావం సామూహికంగా ఉండటంతో కోళ్ల పై పడి అవి చనిపోయే అవకాశం ఉందన్నారు. దీని నివారణకు వ్యాక్సిన్ వేయించుకోవాలని సూచించారు. మండలంలో 13,926 గేదెలు, ఇతరాలు, 1,833 ఆవులు ఉన్నాయన్నారు. వీటికి బ్యాక్టీరియా వల్ల గొంతువాపు వ్యాధి సోకే అవకాశం ఉందన్నారు. ఆవుల్లో వైరస్ వల్ల ముద్ద చర్మ వ్యాధి సోకే అవకాశం ఉందన్నారు. తాజాగా మేకలకు సోకే అవకాశాలు కూడా ఉన్నాయన్నారు. వీటి నివారణకు వ్యాక్సిన్లను అందుబాటులో ఉంచినట్లు తెలియజేశారు. సకాలంలో స్పందించి గ్రామ వారీగా నిర్వహించే పశు వైద్య శిబిరాల సేవలను వినియోగించుకోవాలని మండల పశువైద్యాధికారి కోరారు.

పాఠశాలకు వితరణ

ప్రజాశక్తి - ముసునూరు

మండల పరిధిలోని కాట్రేనిపాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు బలివే ఆలయ కమిటీ ఛైర్మన్ బొమ్మకంటి శ్యామలరావు తమ సోదరుడు లీల ప్రసాద్ రూ.50 వేల విలువైన మోటార్ పంప్ సెట్, విద్యుత్ సామగ్రిని శుక్రవారం వితరణగా అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి గద్దల సుహాసిని మోహన్‌రావు, ఎంపిటిసి సభ్యులు సూర్యదేవర నాగమణి శ్రీనివాసరావు, రావిపల్లి బాలకృష్ణ, పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


విద్యుత్ సామగ్రి అందిస్తున్న దాతలు

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి - ద్వారకాతిరుమల

మండలంలోని తిమ్మాపురం, తిరుమలంపాలెం, పావులవారిగూడెం గ్రామాల్లోని ఎరువుల షాపులను కెఆర్.పురం ఎడిఎ పిజి బుజ్జిబాబు శుక్రవారం తనిఖీ చేశారు. పావులవారిగూడెంలో సుమారు రూ.12 లక్షల విలువైన స్టాక్ అమ్మకాలు నిలుపుదల చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వెన్నెలక్ష్మి పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

స్క్రబ్ టైఫస్ వ్యాధి వల్ల భయపడాల్సిన అవసరం లేకపోయినా ప్రతిఒక్కరూ తప్పనిసరిగా పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అసిస్టెంట్ మలేరియా అధికారి జె.గోవిందరావు సూచించారు. శుక్రవారం డ్రైడే కార్యక్రమంలో భాగంగా ఏలూరు సత్రంపాడు ఎంజిఐ కాలనీలో స్థానిక ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గోవిందరావు మాట్లాడుతూ అధిక జ్వరం, తీవ్రమైన తలనొప్పి, శరీర, కండరాల నొప్పులు, కాటు వేసిన చోట నల్లటి పుండి మచ్చ, దద్దుర్లు, గ్రంథులు ఉబ్బడం, వణుకు, చలితో కూడిన జ్వరం లక్షణాలు కనిపించిన వెంటనే స్క్రబ్ టైఫస్ లక్షణాలుగా చెప్పారు. సకాలంలో చికిత్స తీసుకోవాలన్నారు. సత్రంపాడు పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ దీప్తి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు లక్ష్మి, అరుణ్ కుమారి, హెల్త్ అసిస్టెంట్లు శ్రీనివాసరావు, రమేష్ కుమార్, ఎంఎల్‌హెచ్‌పి దుర్గ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సహకార సంఘంలో తనిఖీలు

ప్రజాశక్తి - మండవల్లి

సహకార సంఘాలను రైతులకు మరింత చేరువ చేసే విధంగా కృషి చేస్తున్నామని డివిజనల్ కో ఆపరేటివ్ అధికారి కె.సత్యవతి తెలిపారు. స్థానిక మండలంలోని సహకార సంఘాన్ని ఆమె శుక్రవారం తనిఖీ చేశారు. రికార్డులు నిర్వహించడంలో నిర్లక్ష్యం వహించే అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

పంచాయతీ కార్యదర్శిపై డిఎల్‌పిఒ విచారణ

ప్రజాశక్తి - ముదినేపల్లి

పంచాయతీ కార్యదర్శిపై వచ్చిన అవినీతి ఆరోపణలపై శుక్రవారం ఏలూరు డిఎల్‌పిఒ అమ్మాజీ విచారణ నిర్వహించారు. మండలంలోని కొరగుంటపాలెం పంచాయతీ కార్యదర్శి వివిధ గ్రామ పంచాయతీల్లో కార్యదర్శిగా పనిచేసిన కాలంలో అనుకూలమైన వ్యక్తులను వెండర్లుగా సృష్టించుకుని 15వ ఆర్థిక సంఘం నిధులను దుర్వినియోగపర్చినట్లు తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ కలెక్టర్‌కు పెయ్యేరు గ్రామానికి చెందిన దూబే చంద్రశేఖర్ పిజిఆర్ఎస్‌లో చేసిన ఫిర్యాదుపై శుక్రవారం డిఎల్‌పిఒ విచారణ నిర్వహించారు. గ్రామ కార్యదర్శి పనిచేసిన అన్ని గ్రామ పంచాయతీల్లో అవినీతికి పాల్పడినట్లు పెట్టిన పిటిషన్ అమ్మాజీ కొరగుంటపాలెం సచివాలయంలో విచారణ జరిపారు. ఈ విచారణలో ఫిర్యాదుదారు చంద్రశేఖర్, కార్యదర్శి, డిప్యూటీ ఎంపిడిఒ బి.అశోక్, ఏలూరు నుంచి వచ్చిన పలువురు అధికారులు పాల్గొన్నారు.

నేరాలు - ఘోరాలు

హత్య కేసులో నిందితుల అరెస్టు

ప్రజాశక్తి - భీమడోలు

పూళ్ల హత్య కేసులో నిందితులు నలుగురు శుక్రవారం భీమడోలు పోలీసులకు పట్టుబడ్డారు. మృతునితో పాటు కేసులో ఎ-1 నిందితుడిగా ఉన్న కొండ్రు ఇస్సాక్ ఇరువురు ఒకే మహిళతో వివాహేతర సంబంధం కొనసాగించిన నేపథ్యంలో హత్య జరిగిందని ఏలూరు డిఎస్‌పి డి.శ్రావణ్‌కుమార్ తెలిపారు. భీమడోలు పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో డిఎస్‌పి కేసు వివరాలు వెల్లడించారు. గ్రామానికి చెందిన పాతల నాగరాజు(48), ఎ-1 నిందితుడిగా ఉన్న ఇస్సాక్‌లు అదే గ్రామానికి చెందిన ఒక మహిళతో వివాహేతర సంబంధం ఉంది. ఈ విషయమై గత మార్చి నెలలో వారి ఇరువురి మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ నెల రెండో తేదీన పూళ్ల సంత మార్కెట్ వద్ద పాతల నాగరాజును ఎ-1 నిందితుడిగా ఇస్సాక్ ఎ-2, ఎ-3గా నమోదైన అతని బంధువులు నాగతేజ, ఆర్డులకి బాబీతో పాటు ఎ-4 నమోదైన అతని స్నేహితుడు కాళీ రాజేష్ ఒక పథకం ప్రకారం మూకుమ్మడిగా కత్తులతో దాడి చేసి నాగరాజును హత్య చేసి పరారయ్యారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు భీమడోలు పోలీసులు కేసు నమోదు చేశారు. భీమడోలు సిఐ యుజె విల్సన్ నేతృత్వంలో ఎస్‌ఐ మదీనా భాషా పర్యవేక్షణలో కేసు దర్యాప్తును పూర్తిచేశారు. శుక్రవారం నిందితులను పూళ్ల శివారు పుంత, కుర్మిగూడెం శ్మశానవాటిక ప్రాంతంలో అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే ఇస్సాక్‌పై ఐదు, నాగ తేజపై రెండు, బాబీపై ఒక కేసు, రాజేష్‌పై ఆరు కేసులు నమోదై ఉన్నట్లు డిఎస్‌పి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి - కామవరపుకోట

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన మద్దిపాటి వారి గ్రామ శివారులో వైఎస్‌ఆర్ కాలనీ సమీపంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. తడికలపూడి ఎస్ఐ పి.చెన్నారావు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని రామన్నపాలెం గ్రామానికి చెందిన మిరియాల వంశీ (26) గ్రామంలో వ్యవసాయ పనులు చేస్తూ జీవిస్తున్నాడు. ఈ క్రమంలో గురువారం రాత్రి ఇంట్లో సరుకుల కోసం బైక్‌పై బయటకు వెళ్లాడు. మద్దిపాటి వారి గ్రామ శివారు వైఎస్ఆర్ కాలనీ సమీపంలో రోడ్డు పక్కన ఉన్న సిమెంట్ దిమ్మెను ఢీకొట్టి కల్వర్టులో పడటంతో తీవ్ర గాయాలపాలైన అతడిని స్థానికులు జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. ఇంకా వివాహం కాలేదు. సోదరి గోస్సాల సుధా ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెన్నారావు తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

ఇళ్ల స్థలాల లేవుట్‌లో చెట్టు ఎప్పుడు తొలగిస్తారు?

ఎన్ని సమావేశాల్లో అడిగినా సమస్యకు పరిష్కారం చూపరా

ఉంగుటూరు సర్వసభ్య సమావేశంలో ఎంపిటిసి ఛాంబర్ మండలాధ్యక్షుడు నాగరాజు

ప్రజాశక్తి - ఉంగుటూరు

నారాయణపురం పేదలకు 204 మంది లబ్ధిదారుల కోసం ఉంగుటూరులో భూసేకరణ చేశారని, అందులో జామాయిలు, టేకు, తాటి చెట్లు తొలగించకపోవడంతో నేటికీ స్థలాలు పంపిణీ చేయలేదని నారాయణపురం ఎంపిటిసి సభ్యుడు, మండల ఎంపిపి ఛాంబర్ అధ్యక్షులు బండారు నాగవెంకటసత్యనారాయణ (నాగరాజు) అన్నారు. ఎంపిపి గంటా శ్రీలక్ష్మి అధ్యక్షతన శుక్రవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. లేఅవుట్‌లో చెట్లను ఇంకా తొలగించకపోవడం వల్ల పేదల ఇళ్ల స్థలాలు పంపిణీ జరగలేదన్నారు. దీనిపై డిప్యూటీ తహశీల్దార్ పోతురాజు మాట్లాడుతూ కలప విలువకంటే అప్పటి నాయకులు రెట్టింపు వాల్యూ వేయడం వల్లే సమస్య నేటికీ పరిష్కారం కాలేదని, ఉన్నతాధికారుల దృష్టిలో ఈ సమస్య పరిష్కరం కావాల్సి ఉందని చెప్పారు. నీలాద్రిపురంలో ఇళ్లు కట్టుకున్న 50 మందికి బిల్లులు పడటం లేదని సర్పంచి చదలవాడ రాజేంద్రకుమార్ అన్నారు. బిల్లులు పెట్టామని త్వరలో మంజూరు కానున్నాయని హౌసింగ్ ఎఇ చింతలపూడి సతీష్ అన్నారు. మహిళలకు బ్యాక్ యార్డ్‌లో నాటు కోళ్ల పెంపకానికి మండలానికి 200 యూనిట్లు మంజూరయ్యాయని ఆసక్తి ఉన్న డ్వాక్రా సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని వెలుగు ఎపిఎం ప్రభావతి సూచించారు. ఒక్కో బ్యాక్ యార్డ్‌లో పది కోళ్లు ఇస్తామని, వాటి ద్వారా ఇంటి వద్ద ఉంటూనే మహిళలు అదనపు లాభాలు పొందవచ్చన్నారు. డివైఇఒ నిమ్మగడ్డ రవీంద్రభారతి మాట్లాడుతూ మండలంలో అక్కుపల్లి గోకవరం, చిన్నవెల్లమిల్లి ప్రాథమికోన్నత పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేశారని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి పదో తరగతి క్లాసులు ప్రారంభం అవుతున్నాయని చెప్పారు. స్క్రబ్ టైఫస్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని చేబ్రోలు పిహెచ్‌సి వైద్యాధికారి భూషణం అన్నారు. సోలార్ విద్యుత్ కనెక్షన్ల కోసం రిజిస్ట్రేషన్ చేసుకునేలా ప్రజాప్రతినిధులు గ్రామాల్లో అవగాహన కల్పించాలని గొల్లగూడెం ఎఇ టి.వేణు కోరారు. ఎంపిడిఒ రాజ్‌మనోజ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ రామారావు, డివైఎంపిడిఒలు గెడ్డ రమేష్‌బాబు, టి.ముత్తయ్య, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సభ్యులు

మొబైల్ టవర్ల ఏర్పాటు ప్రతిపాదనలు ఆమోదించాలి

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

ఏలూరు పార్లమెంట్ పరిధిలో మొబైల్ నెట్‌వర్క్ సమస్యల పరిష్కారానికి బిఎస్ఎన్ఎల్ కొత్త మొబైల్ టవర్ల ఏర్పాటు ప్రతిపాదనలు వెంటనే ఆమోదించాలని కోరుతూ ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ శుక్రవారం ఢిల్లీలో కేంద్ర కమ్యూనికేషన్ల సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను కలిశారు. గ్రామీణ, సెమీ అర్బన్ ప్రాంతాల్లో నెట్‌వర్క్ సమస్యలతో ఈ-గవర్నెన్స్, బ్యాంకింగ్, ప్రభుత్వ సేవలు తీవ్రంగా ప్రభావితమవుతున్నట్లు తెలిపారు. గతంలో కేంద్రం అంగీకరించిన టవర్ ప్రతిపాదనలు ఇంకా పెండింగ్‌లో ఉన్నట్లు గుర్తుచేశారు. మొబైల్ టవర్ల ఏర్పాటుపై బిఎస్ఎన్ఎల్ అధికారులతో ఇటీవల ఏలూరులో సమీక్ష నిర్వహించిన విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి పెమ్మసాని, త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

7 నుంచి లో బ్రిడ్జి మూసివేత

ఏలూరు సిటీ :ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని టూ టౌన్‌లో ఉన్న పవర్‌పేట, ఆర్ఆర్.పేటను కలిపే అండర్ గ్రౌండ్ లో బ్రిడ్జిని మరమ్మతుల నిమిత్తం ఈ నెల ఏడో తేదీ నుంచి 15 రోజుల పాటు రాకపోకలు నిలిపివేస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ భానుప్రతాప్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 33వ డివిజన్ పవర్‌పేట, ఆర్ఆర్ పేటలను కలిపే లో బ్రిడ్జ్ అప్రోచ్ రోడ్డుపై గుంతలు పడిన కారణంగా వాహనాలు రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని, దీని కారణంగా అప్రోచ్ రోడ్డుకు మరమ్మతులు, పునరుద్ధరణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాన్ని ఉపయోగించాలని కమిషనర్ కోరారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

ముదినేపల్లి : వృద్ధురాలి అంత్యక్రియలకు అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి శుక్రవారం ఆర్థిక సాయం అందించారు. మండలంలోని పేరూరుకు చెందిన వి.మాణిక్యం(80) అనారోగ్య కారణాలతో మరణించింది. మాణిక్యం కుటుంబ సభ్యులు పేదరికం కారణంగా అంత్యక్రియలు నిర్వహించడానికి ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అవసరమైంది. ఈ విషయం తెలుసుకున్న వైష్ణవి తన తండ్రి డాక్టర్ మనోజ్ ద్వారా రూ.ఐదు వేల నగదును మృతురాలి కుటుంబ సభ్యులకు అంత్యక్రియలు నిమిత్తం అందించింది.

ఉద్యోగోన్నతి పొందిన డిప్యూటీ ఎంపిడిఒలకు సత్కారం

ప్రజాశక్తి - ఉంగుటూరు

మండలంలో పనిచేస్తూ డిప్యూటీ ఎంపిడిఒలుగా ఉద్యోగోన్నతి పొందిన బ్రైరాజు వెంకట నర్సింహరాజు, షరీఫ్, రంగనాయకమ్మ, కె.ఫణేంద్రనాథ్‌లతో పాటు ఉద్యోగోన్నతిపై ఇతర మండలాల నుంచి ఉంగుటూరు వచ్చిన డిప్యూటీ ఎంపిడిఒలు టి.ముత్తయ్య, గెడ్డం రమేష్ బాబులను మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సత్కరించారు. ఎంపిడిఒ గంజి రాజ్‌మనోజ్, ఎంపిపి గంటా శ్రీలక్ష్మి, ఎంపిటిసి ఛాంబర్ మండల అధ్యక్షుడు బండారు నాగ వెంకట సత్యనారాయణ (నాగరాజు), పలు గ్రామాల సర్పంచులు,కార్యదర్శులు సంఘం మండల అధ్యక్షుడు నేత విజయకుమార్, కార్యదర్శులు ఎంపిడిఒ కార్యాలయం ఉద్యోగులు ఈ సత్కారంలో పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే కూటమి లక్ష్యం

ఉంగుటూరు ఎంఎల్ఎ ధర్మరాజు

ప్రజాశక్తి - భీమడోలు

సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఉంగుటూరు ఎంఎల్ఎ పత్సమట్ల ధర్మరాజు అన్నారు. భీమడోలు పంచాయతీ కార్యాలయం వేదికగా శుక్రవారం పంచాయతీ స్థాయిలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమడోలులో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజల నుంచి 52 వినతులు వచ్చాయన్నారు. వీటి పరిష్కా రానికి సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఇదే క్రమంలో గ్రామస్తులు ప్రఖ్యాత పు ణ్యక్షేత్రం ద్వారకాతిరుమలకు వెళ్లేందుకు ముఖద్వారంగా ఉన్న భీమడోలు రైల్వే స్టేషన్ అభివృద్ధి గురించి, రైళ్ల పునరుద్ధరణ, నూతనంగా కొన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లకు భీమడో లులో హాల్ట్ కల్పించడం, రద్దు చేసిన రిజర్వేషన్ కౌంటర్‌ను ఏర్పాటు చేయడం గురించి వినతి పత్రాన్ని ఇచ్చారన్నారు. ఇదేవిధంగా భీమడోలు రైల్వే స్టేషన్ నుంచి ద్వారకాతిరుమల వెళ్ళేందుకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారన్నారు. సమ స్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమాదేవి, ఎంపిడిఒ పద్మావతి దేవి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శేషగిరి, కూటమి నాయ కులు కరణం పెద్దిరాజు, కె.ప్రసాద్, యుగంధర్, పత్తి మదన్, భీమడోలు పంచాయతీ కార్యదర్శి కెవిఎల్.తనూజ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉంగుటూరు ఎంఎల్ఎ ధర్మరాజు

సిఆర్.రెడ్డి అటానమస్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

ప్రతిభ కనబర్చిన విద్యార్థులు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఈ నెల నాలుగో తేదీన భీమవరంలోని డిఎన్ఆర్ అటానమస్ కళాశాలలో జరిగిన ఆదికవి నన్నయ యూనివర్సిటీ బ్యాడ్మింటన్ ఇంటర్ కాలేజియట్ మెన్ టోర్నమెంట్‌లో సర్ సిఆర్.రెడ్డి అటానమస్ కళాశాల విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కెఎ.రామరాజు తెలిపారు. ఈ నెల 10 నుంచి 14వ తేదీ వరకు జెఎన్‌టియు కాకినాడలో జరిగే సౌత్ జోన్ వాలీబాల్ యూనివర్సిటీ టోర్నమెంట్‌లో సర్ సిఆర్.రెడ్డి అటానమస్ కళాశాల విద్యార్థి కె.రాజేష్ నన్నయ యూనివర్సిటీ టీమ్‌కు ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయా విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ కెఎ.రామరాజు, కరస్పాండెంట్ డాక్టర్ కెఎస్.విష్ణుమోహన్, అధ్యాపకులు అభినందించారు.

నూతన బస్సు సర్వీస్ ప్రారంభం

విద్యార్థుల హర్షం

ప్రజాశక్తి - పెదవేగి

పెదవేగి మండలంలోని పలు గ్రామాల విద్యార్థులకు మెరుగైన ప్రయాణ సౌకర్యం అందించేలా కేటాయించిన రామసింగవరం నుంచి ఏలూరు నూతన బస్ సర్వీస్‌ను శుక్రవారం ఉదయం కూచింపూడి గ్రామంలో స్థానిక కూటమి నాయకులు, విద్యార్థులతో కలిసి దెందులూరు ఎంఎల్ఎ చింతమనేని ప్రభాకర్ ప్రారంభించారు. తమ సమస్యను తెలుపగానే స్వయంగా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు సమస్య సత్వరమే పరిష్కారమయ్యేలా సహకరించి ఒక్కరోజు వ్యవధిలోనే నూతన బస్సు సర్వీసును ప్రారంభించిన ఎంఎల్ఎను విద్యార్థులు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

IN THE COURT OF 1st ADDITIONAL DISTRICT JUDGE, ELURU

E.P.NO.95/2024, O.S.NO.3/2016

Between:
Alla Venkata Narasimha Rao ...Decree-Holder
And
Prasadapu Venkateswara Rao And others ...Judgement-Debtors

AUCTION PUBLICATION

WHERE AS the DHR obtairned decree against the JDRS above named and the property of JDRs brought the below mentioned EP schedule property to sale in the above Execution petition.

WHERE AS the Honourable 1st ADDITIONAL DISTRICT JUDGE COURT, ELURU fixed the date on 22-12-2025 for the sale of the schedule property by public auction in the court, by ordering publication of the sale for notice to the intending bidders in order to participate in the auction. TAKE NOTICE that the persons who intended to participate in the auction for purchase of the schedule mentioned property can appear before the Honurable ourt on 22-12-2025 at 10-30 A.M on words and participate in auction.

SCHEDULE

Item No.1: West Godavari District,[Now Eluru District] Eluru Sub-Registry. Eluru City an extent of 219-4-0 Square yards of site equal to 183-447 Sq.mts. situated in R.S.Nos. 77/4, 77/5 equal to T.S.Nos.77/4,77/5 of Phiranguladibba, Muncipal 1/WP ward, Santhinagar, 9 Road, Eluru which is bounded by as follows:
East: Item No.2 joint passage site 50Ft
South: Site of Chinni Lakshmi Tulasi 39Ft
West: Property in S.No.77/1 50 Ft
North: Property in S.No.77/3 40 Ft
Within the said boundaries an extent of Ac.219-4-0 Square yards of Vacant site.

Item NO.2:
Joint passage site on the eastern side of item No. I an extent of 111-1-0 sq. yards situated in R.S.No.77/4,77/5 equal to T.S.Nos.77/4, 77/5 of Phiranguladibba, Santhi Nagar, 9th Road, Eluru which is bounded by as follows:
East: M.Koteswara Rao's Site to some Extent, K.M. Raghunadh and others site to some extent 100 Ft
South: Municipal Road 10Ft
West: Item No, 1 to some extent Ch. Lakshmi Tulasi to some extent 100ft
North: Site in R.S.No.77 /3 10Ft
Within the above boundaries an extent of 111-1-0 sq.yards of site out of which 29-0-0 sq.yards of undivided joint site which is meant for only passage.
D.H.R. VALUE Rs. 30,00,000/-
Amine Value Rs. 49,50,000/-
(As per court orders)

DEVULAPALLI SREE RAM
DEVULAPALLI KRISHNA SASTRY
Dt.23.11.2025. Advocates, Eluru